ప్రతి మదిలో రాజన్న జ్ఞాపకాలు

- ఘనంగా మహానేత డా.వైఎస్సార్ వర్ధంతి
- వాడవాడలా వైఎస్సార్ విగ్రహాల వద్ద నివాళులు


మాకవరపాలెం: తామరంలో నివాళులర్పిస్తున్న ఎంపీపీ సర్వేశ్వరరావు, తదితరులు


మాకవరపాలెం : కొండలఅగ్రహారంలో జరిగిన వర్ధంతి కార్యక్రమంలో పార్టీ నాయకులు


దేవరాపల్లి : ఎ.కొత్తపల్లిలో వైఎస్సార్‌కు నివాళులర్పిస్తున్న ఎంపీపీ బుల్లిలక్ష్మి, సర్పంచ్ రమణ


దేవరాపల్లి : వేచలంలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు.


నాతవరం : నివాళులర్పిస్తున్న జెడ్పీటీసీ అప్పలనర్స, పార్టీ మండల అధ్యక్షుడు నాగేశ్వరరావు, నాయకులు


నాతవరం : సరుగుడులో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న ఎంపీపీ లక్ష్మణమూర్తి


మాడుగుల రూరల్ : కె.జె.పురంలో నివాళులు అర్పిస్తున్న పార్టీ నాయకులు


రోలుగుంట : వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసిన ఎంపీపీ శ్రీనివాసరావు, పోతల శ్రీను


మాడుగులలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న కాంగ్రెస్ ఇన్‌చార్జి పడాల కొండలరావు


వేములపూడిలో వైఎస్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీపీ రాజేశ్వరి, పార్టీ అధ్యక్షులు వెంకటరత్నం


కొత్తకోటలో నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు


గొలుగొండ : చీడిగుమ్మలలో మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు పాణీశాంతారామ్ ఆధ్వర్యంలో..


చోడవరం కొత్తూరు జంక్షన్‌లో వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు అమర్‌నాథ్


రావికమతంలో నివాళులర్పిస్తున్న ఎంపీపీ రాజు


కె.కోటపాడు : గుల్లేపల్లిలో నివాళులర్పించిన ఈర్లె అనురాధ, జగన్‌మోహన్


కె.కోటపాడు : చౌడువాడలో వైఎస్సార్ వర్ధంతి

పేదల గుండెల్లో కొలువైన దేవుడు వైఎస్సార్ : బూడి

దేవరాపల్లి : దివంగత ముఖ్యమంత్రి డా. వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి సువర్ణ పాలన అందించి పేదల ప్రజల గుండెల్లో దేవుడిగా నిలిచిపోయారని మాజీ డిప్యూటీ సీఎం, వైఎస్సార్‌సీపీ పొలిటిక్ అడ్వైజరీ కమిటీ సభ్యుడు బూడి ముత్యాలనాయుడు అన్నారు. మండలంలోని మామిడిపల్లిలో మండల స్థాయిలో మంగళవారం నిర్వహించిన దివంగత ముఖ్యమంత్రి డా. వైఎస్. రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మహానేత వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఎంపీపీ బుల్లిలక్ష్మి, జెడ్పీటీసీ కర్రి సత్యం, వైస్ ఎంపీపీలు పంచాడ సింహాచలంనాయుడు, గంగాభవానీ, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బూరె బాబురావు, సర్పంచ్‌లు కర్రి సూరినాయుడు, చింతల సత్య వెంకటరమణ, రొంగలి వెంకటరావు, దాడి జగన్, నాగిరెడ్డి శతారినాయుడు, గూడెపు రాము, డా. వరదపురెడ్డి సింహాచలం నాయుడు, కె.వి.రమణ, చల్లా నాయుడు, పోతల రఘు, కాటిపాం పెదనాయుడు, గొర్లి కొండలరావు, భగత వెంకటరమణ, వంటాకు శ్రీను పాల్గొన్నారు.

నర్సీపట్నం : దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి 16వ వర్ధంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ స్టేడియంలోని రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు చింతకాయల సన్యాసిపాత్రుడు, మున్సిపల్ చైర్‌పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి, వైస్‌చైర్మన్ కోనేటి రామకృష్ణ, వైఎస్సార్ యూత్ వింగ్ స్టేట్ జాయింట్ సెక్రటరీ చింతకాయల వరుణ్, పార్టీ టౌన్ అధ్యక్షులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వేములపూడిలో రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి ఎంపీపీ సుర్ల రాజేశ్వరి, మండల పార్టీ అధ్యక్షులు శానపతి వెంకటరత్నం పూలమాలలు వేసి నివాళులర్పించారు. కౌన్సిలర్లు బేతిరెడ్డి రత్నం, వీరమాచినేని జగదీశ్వరి, పార్టీ నాయకులు కర్రి రామ్‌గోపాల్, గవిరెడ్డి స్వామినాయుడు, యూత్, విద్యార్థి విభాగం నాయకులు తమరాన శ్రీను, కిల్లాడ శ్రీనువాసరావు, పెట్ల అప్పలనాయుడు, అర్జున్‌రావు, మళ్ల గణేష్, గంటా లలిత, ఈరెల్లి సుధీర్ బాబు, నియోజకవర్గ బూత్ కన్వీనర్ చంద్రశేఖర్, సర్పంచ్ అచ్చిరాజు పాల్గొన్నారు.

నర్సీపట్నం: స్వర్గీయ వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి 16వ వర్ధంతి కార్యక్రమాన్ని నర్సీపట్నం పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. పాతసంతబయలు వద్ద ఉన్న రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పార్టీ జిల్లా అధ్యక్షుడు


చీడికాడలో వైఎస్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న పార్టీ నేతలు

మీసాల సుబ్బన్న రాజశేఖర్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. వైఎస్సార్ సేవలను కొనియాడారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు నంగిన వెంకటరమణ, ప్రధాన కార్యదర్శి సిద్ధ, తలారి శివకుమార్ పాల్గొన్నారు.

మాకవరపాలెం: దివంగత నేత వైఎస్.రాజశేఖర్‌రెడ్డి వర్ధంతిని మండలంలోని తామరం, కొండలఅగ్రహారం, రామన్నపాలెం, లచ్చన్నపాలెం, జంగాలపల్లి, గిడుతూరు, బయ్యవరం గ్రామాల్లో నిర్వహించారు. తామరం జంక్షన్‌లో వైఎస్ఆర్ విగ్రహానికి ఎంపీపీ రుత్తల సర్వేశ్వరరావు, వైస్ ఎంపీపీ లక్ష్మి, నేతలు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. రామన్నపాలెంలో సర్పంచ్ అయ్యప్ప, వైస్‌ఎంపీపీ రాజారావు, కొండలఅగ్రహారంలో పార్టీ నాయకుడు పోలిరెడ్డి రమణ, కార్యకర్తలు నివాళులర్పించారు. వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు చిటికెల రమణ, నాయకులు పెట్ల భద్రాచలం, శ్రీనివాస్ పాల్గొన్నారు.

దేవరాపల్లి : డా.వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని ఎ. కొత్తపల్లిలో ఎంపీపీ చింతల బుల్లిలక్ష్మి, సర్పంచ్ చింతల సత్య వెంకటరమణ వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వేచలంలో సర్పంచ్ నాగిరెడ్డి శతారినాయుడు, కొత్తపెంటలో సర్పంచ్ రొంగలి వెంకటరావు, ఎం.అలమండలో సర్పంచ్ దాడి జగన్, ఎంపీటీసీ పోతల వెంకటరావు, బండారు ప్రసాదరావు వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పించారు. ములకలాపల్లిలో గొర్లి రామ కొండలరావు, మజ్జి రాజు, తెనుగుపూడిలో ఉప సర్పంచ్ పెదనాయుడు, కిల్లాన శ్రీనివాసరావు పాల్గొన్నారు.

నాతవరం: నాతవరంలో జెడ్పీటీసీ సభ్యురాలు కాపారపు అప్పలనర్స మండల పార్టీ అధ్యక్షుడు లగుడు నాగేశ్వరరావు సర్పంచ్ గొలగాని రాణి ఆధ్వర్యంలో వైఎస్సార్ వర్ధంతి నిర్వహించారు. సరుగుడులో ఎంపీపీ సాగిన లక్ష్మణమూర్తి, గన్నవరం మెట్ట వద్ద వైస్ ఎంపీపీ పైల సునీల్ మహానేత వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పామాయిల్ కార్పొరేషన్ రాష్ట్ర మాజీ డైరెక్టరు పైల పోతురాజు, గన్నవరం పీఏసీఎస్ మాజీ పర్సన్ ఇంచార్జి గొర్లె వరహాలబాబు, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు మిరపల వెంకటరమణ, ఎంపీటీసీ తమరాన సత్యనారాయణ, మండల మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు పోలుపర్తి రాధ, నాతవరం గ్రామ కమిటీ అధ్యక్షుడు శెట్టి లచ్చబాబు, కాళ్ల సత్యనారాయణ ,చెక్కా జోగిరాజు పాల్గొన్నారు.

రోలుగుంట : డా. వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా వైఎస్సార్‌సీపీ నాయకులు మంగళవారం వైఎస్సార్ విగ్రహానికి ఎంపీపీ యర్రంశెట్టి శ్రీనివాసరావు, సీనియర్ నాయకుడు పోతల శ్రీను, కుంచంగి హరిబాబు, శానాపతి సత్తిబాబు, పిల్లి శ్రీను పూలమాలలు వేసి నివాళులర్పించారు.

రావికమతం : డాక్టర్ వై.ఎస్.రాజశేఖరరెడ్డి 16వ వర్ధంతిని మండలంలో నిర్వహించారు. రావికమతంలో ఎంపీపీ పైలా రాజు, పార్టీ అధ్యక్షుడు ముక్కా మహాలక్ష్మినాయుడు, మండల కన్వీనర్ కంచిపాటి జగ్గారావు,


మాడుగుల : సత్యవరంలో నివాళులర్పిస్తున్న ఎంపీపీ రాజారామ్, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు రామధర్మజ తదితరులు

కొత్తకోటలో ప్రొటోకాల్ జెడ్పీటీసీ తలారి ఆదిమూర్తి, ఫ్లోర్ లీడర్ పూడి దేవ, పార్టీ నాయకులు గుమ్మిడి సత్యదేవ, సర్పంచ్ లోవరాజు, వైస్ సర్పంచ్ పందల దేవా,శంకరరావు కన్నంపేట, టి.అర్జాపురం, గుమ్మాలపాడు గ్రామాల్లో వైస్ ఎంపీపీలు దంట్ల వెంకటరమణ, మత్సా భవానీప్రసాద్,మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు బంటు సన్యాసినాయుడు, ఫ్లోర్‌లీడర్ పూడి దేవా, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, పార్టీ నాయకులు వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

మాడుగుల రూరల్: కె.జె.పురంలో మహానేత రాజశేఖరరెడ్డి విగ్రహానికి వైఎస్సార్‌సీపీ నాయకులు, మాజీ పీఏసీఎస్ అధ్యక్షుడు కాళ్ల అప్పలనాయుడు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. కాళ్ల అప్పలనాయుడు, సర్పంచ్ జామి రమణబాబు, మాజీ పీఏసీఎస్ అధ్యక్షుడు కాళ్ల రాము, పాలసొసైటీ అధ్యక్షుడు యల్లపు శ్రీను, ఉప సర్పంచ్ గోవిందరాజులు, నాయకులు మళ్ల కన్నబాబు, జగ్గప్పారావు, ఆడారి శంకరరావు, పరిమి కాసుల జగ్గారావు, నాగజగ్గప్పారావు, లంక శ్రీను, కాళ్ల అప్పారావు, సూరిశెట్టి శ్రీను, వీకేపీ అప్పారావు పాల్గొన్నారు. వీరవల్లి అగ్రహారంలో వైఎస్సార్ విగ్రహానికి సర్పంచ్ వెలగాడ కామలక్ష్మి, వెలగాడ ఈశ్వరావు నివాళులు అర్పించారు. మాజీ సర్పంచ్ నారాయణరావు, కోరుకొండ చెల్లంనాయుడు వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులు అర్పించారు. కాంగ్రెసు పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి పడాల కొండలరావు ఆధ్వర్యంలో మాడుగుల బస్టాండులో గల రాజశేఖరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఏసురాజు, బుడబండి రాజు, అప్పారావు, గుప్తా పాల్గొన్నారు.

బుచ్చెయ్యపేట : దివంగత ముఖ్యమంత్రి, రైతు బాంధవుడు డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కలలను నిజం చేయడానికి నేటి యువత,నాయకులు నడుచుకోవాలని మండల పార్టీ అధ్యక్షుడు కె. అచ్చింనాయుడు, జెడ్పీటీసీ దొండా రాంబాబు ఆకాంక్షించారు. వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా మంగళవారం మేజర్ పంచాయితీ వడ్డాది, బుచ్చెయ్యపేట, గున్నెంపూడి, పెదమదీన, విజయరామరాజుపేట, దిబ్బిడి, చిన అప్పనపాలెం, మంగళాపురం, కుముదాంపేట, చిన భీమవరం, రాజాం తదితర గ్రామాల్లో వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళర్పించారు. పలు గ్రామాల్లో పేదలకు పండ్లు, రొట్టెలు పంచిపెట్టారు. డీసీసీబీ మాజీ డైరెక్టర్ కోవెల జనార్దనరావు, వైస్ ఎంపీపీలు దొండా లలితా నారాయణమూర్తి, గొంపా చినబాబు, జిల్లా యువజన సంఘం కార్యదర్శి జోగా కొండబాబు, మండల స్టీరింగ్ కమిటీ అధ్యక్షుడు నమ్మి అప్పలరాజు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు పెదిరెడ్ల మాణిక్యం, ఎల్లపు విజయ్‌కుమార్, సుంకరి శ్రీను, అమ్మునాయుడు, కోరుకొండ లీలావతి రమణ, మరిసా నాగ అప్పారావు, సతీష్, గుమ్మిడి ప్రసాద్, కొండబాబు, ఆర్టీసీ రమణ పాల్గొన్నారు.


రాజశేఖర్‌రెడ్డి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మీసాల సుబ్బన్న, పార్టీ నాయకులు

గొలుగొండ: ఏఎల్‌పురంలో జిల్లా వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు లోచల సుజాత, ఎంపీటీసీ బుల్లి ప్రసాద్, చీడిగుమ్మలలో మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు కొరుప్రోలు పాణీశాంతారామ్, జోగుంపేటలో మాజీ పార్టీ అధ్యక్షుడు లెక్కల సత్యనారాయణ, మండల యూత్‌పార్టీ అధ్యక్షుడు రామకృష్ణనాయుడు, గొలుగొండలో సర్పంచ్ కసిపల్లి బుజ్జి, నాగాపురంలో సర్పంచ్ రఘురాం, చోద్యంలో వైస్ ఎంపీపీ సుర్ల బాబ్జి, తోకల సంతోష్ ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలతో నివాళులు అర్పించారు. లగుడు మురళీకృష్ణ, చిటికెల వరహాలబాబు, జువ్వల దేముడు పాల్గొన్నారు.

కె.కోటపాడు : దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి పాలనలో సంక్షేమం, అభివృద్ధితో ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసారని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి ఈర్లె అనురాధ, ఎంపీపీ రెడ్డి జగన్‌మోహన్ అన్నారు. డా.వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా గుల్లేపల్లి గ్రామంలో మంగళవారం వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైస్ ఎంపీపీలు రొంగలి సూర్యనారాయణ, లెక్కల నాగ విజయలక్ష్మి, మండల వైఎస్సార్‌సీపీ యువజన విభాగం మండల అధ్యక్షుడు గొర్రుపోటు వెంకటరావు, చీపురుపల్లి అచ్చిబాబు, మాజీ పీఏసీఎస్ అధ్యక్షుడు అకుల సాయి ప్రసాద్, శ్రీకాంత్ శ్రీను, గేదెల ప్రసాద్, నెక్కల గోపి, రొంగలి రమేష్, వంటాకు గోవిందరావు, బొడ్డు శ్రీను పాల్గొన్నారు. చౌడువాడలో వైఎస్సార్ విగ్రహానికి వైస్ ఎంపీపీ రొంగలి సూర్యనారాయణ, ఎంపీటీసీ ఏటుకూరి రాజేష్, రాజి శ్రీను, సింగన్నదొరపాలెంలో రొంగలి వెంకటరమణ, ఎంపీటీసీ లక్ష్మి పాల్గొన్నారు.

మాడుగుల : ఆరోగ్యశ్రీ ప్రవేశ పెట్టి నిరుపేదలు బతుకుల్లో వెలుగులు నింపిన మహానేత దివంగత నాయకుడు వై.ఎస్.రాజశేఖరరెడ్డి అని ఎంపీపీ తాళ్లపురెడ్డి వెంకటరాజారామ్, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు వేమవరపు రామధర్మజ కొనియాడారు. సత్యవరం గ్రామంలో మంగళవారం వైఎస్సార్ 16వ వర్ధంతి


మాడుగులలో నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ మండల పార్టీ అధ్యక్షుడు రామధర్మజ, పట్టణ అధ్యక్షుడు శ్రీనివాసరావు తదితరులు

వేడుకల సందర్భంగా వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అభిమానులుకు స్వీట్స్, చాక్లెట్స్ అందజేశారు. వైస్ ఎంపీపీ విజయలక్ష్మి, పార్టీ మాడుగుల పట్టణ అధ్యక్షుడు బొమ్మిశెట్టి శ్రీనివాసరావు, ఆర్యవైశ్య సంఘ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనాదు శ్రీనివాసరావు, మాడుగుల సర్పంచ్ ఎడ్ల కళావతి, కోఆప్షన్ మెంబరు షేక్ ఉస్నీషా, వైఎస్సార్ సీపీ నాయకులు రాంబాబు, పడాల అప్పలనాయుడు, సత్యంనాయుడు, తంటపురెడ్డి బన్ని, పెరుమళ్ళ వెంకటరావు, సయ్యపురెడ్డి సత్తిబాబు, జవ్వాది వరహాలు, ఎడ్ల హేమంత్‌కుమార్, కాళింగ కళ్యాణరాజు, శ్రీనాదు జగ్గారావు, అల్లంగి సంజీవరావు,కొసిరెడ్డి క్రిష్ణమూర్తి, వి. ప్రభాకరరాజు, రాఖీ శ్రీను, కాత వెంకట రమణ, పర్రే రామునాయుడు, తలారి అప్పారావు, గోకేడ అప్పల నాయుడు, శనివాడ వెంకటరమణ, గెంజి గోపాల కృష్ణ, యలమంచిల రమణ, బసవారామపరమేష్, జాజుల ఈశ్వరరావు,గెంజి మాలతి, కొండతల్లి పాల్గొన్నారు. మాడుగుల పాత బస్టాండ్ వద్ద వైఎస్సార్‌సీపీ మండల పార్టీ అధ్యక్షుడు వేమవరపు రామధర్మజ ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

చీడికాడ: చీడికాడలో వైఎస్సార్ విగ్రహానికి మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు గొల్లవిల్లి రాజుబాబు, ఎంపీపీ కురచా జయమ్మనారాయణమూర్తి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తురువోలులో ఉప సర్పంచ్ పి.టి బాబు, ఖండివరంలో సీడీసీ చైర్మన్ సుంకర శ్రీనువాసరావు, బైలపూడిలో పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు గొల్లవిల్లి స్వామినాయుడు,దిబ్బపాలెంలో పార్టీ నేతలు నందారపు రమణబాబు, దారపు సత్యనారాయణ,జేబీపురంలో వైస్ ఎంపీపీ ధర్మిశెట్టి స్వాతికొండబాబు, సర్పంచ్ గొల్లవిల్లి చిన్నమ్మలు ఆధ్వర్యంలో వై.ఎస్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ నేతలు పరువాడ మహేష్, లాలం శివకుమార్, వంటాకు నర్సింహమూర్తి, సలాది గంగోషు, వైస్ ఎంపీపీ కిముడు చిన్నమ్మలు సన్యేసిదొర, బాయిశెట్టి వెంకటరమణ, ఆర్మినాయుడు, గెంజి బాలాజీ, మట్టా అప్పారావు, శిరిశోళ్ల మహేష్, షేకు సూర్యనారాయణ, గంటా మత్సరాజు, చొక్కాకుల వెంకునాయుడు, చిటికల సూర్యనారాయణ, జాజిమొగ్గల ఈశ్వరరావు, పాటూరి రమణ, ముత్యాలనాయుడు, పాతాళం చిన్నంనాయుడు, నాగేష్, రామకృష్ణ పాల్గొన్నారు.

చోడవరం : చోడవరం కొత్తూరు జంక్షన్ వద్ద వై.ఎస్ విగ్రహానికి మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, చోడవరం సమన్వయకర్త గుడివాడ అమర్‌నాథ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో ఏ ముఖ్యమంత్రి చేపట్టలేనన్ని సంక్షేమ పథకాలు వై.ఎస్ రాజశేఖరెడ్డి అందించి ప్రజల హృదయాల్లో చిరస్మరణీయుడుగా నిలిచారని అన్నారు. జెడ్పీటీసీ మారిశెట్టి విజయశ్రీకాంత్, ఎంపీపీ గాడి కాసు, రాష్ట్ర కార్యదర్శి ఏడువాక సత్యారావు, గాంధీగ్రామం సర్పంచ్ గాడి అప్పారావు, మండల అధ్యక్షుడు దొడ్డి వెంకట్రావు, పట్టణ అధ్యక్షుడు దేవరపల్లి సత్య, యూత్ జిల్లా అధ్యక్షుడు పుల్లేటి వెంకటేష్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ పల్లా నర్సింగరావు, వైస్ ఎంపీపీలు బైన ఈశ్వరరావు, శరగడంనాగేశ్వరరావు, రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు బొడ్డేడ సూర్యనారాయణ, జంగమ కార్పొరేషన్ మాజీ డైరక్టర్ అప్పికొండ లింగబాబు, చోడవరం ఉప పుల్లేటి వెంకట్రావు, జిల్లా ఉపాధ్యక్షురాలు బొగ్గు శ్యామల, పాల్గొన్నారు. గాంధీగ్రామంలో వైఎస్సార్ విగ్రహానికి సర్పంచ్ గాడి అప్పారావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వేచలపు ప్రకాష్, దాడి జగదీష్, పాట్నూరు శ్రీను పాల్గొన్నారు. వెంకన్నపాలెంలో మాజీ సర్పంచ్ సోమునాయుడు, నంబారు శ్రీను, పిల్లల గోవింద పాల్గొన్నారు. లక్కవరంలో సర్పంచ్ శీరంరెడ్డి వెంకటరమణ వైఎస్ విగ్రహానికి నివాళులర్పించారు. గంధవరంలో సర్పంచ్ పల్లా నర్సింగరావు, యాదవ సేవా సంఘం నియోజకవర్గం ఇన్‌ఛార్జి మొల్లి ప్రసాద్, పీఏసీఎస్ అధ్యక్షుడు మొల్లి చిన అప్పలనాయుడు పాల్గొని వైఎస్ విగ్రహానికి నివాళులర్పించారు. అంబేరుపురంలో ఎంపీటీసీల మాజీ ఫ్లోర్ లీడర్ సూరిశెట్టి నాగదుర్గ గోవింద, సర్పంచ్ కార్లె ఈశ్వరమ్మ పాల్గొన్నారు. శీమునాపల్లిలో సర్పంచ్ కొరకూటి భోగేష్, నర్సయ్యపేటలో సర్పంచ్ ఉగ్గిన నాగబాబు, గౌరీపట్నంలో సర్పంచ్ కోన చంద్రరావు, వైఎస్ విగ్రహాలకు పూలమలలు వేసి నివాళులర్పించారు. ముద్దుర్తిలో ఎంపీటీసీ ఫ్లోర్ లీడర్ పల్లా రమణ, మోసూరి శ్రీనివాసరావు మాస్టారు, దామునాపల్లిలో సర్పంచ్ బలిరెడ్డి నాగేశ్వరరావు, ఖండిపల్లిలో సర్పంచ్ శానాపతి రాజశేఖర్, పీఏసీఎస్ అధ్యక్షుడు సత్యారావు, లక్ష్మీపురంలో సర్పంచ్ గణపతినాయుడు, బెన్నవోలులో సర్పంచ్ మూడేడ్ల మహాలక్ష్మి శంకరరావు వైఎస్ విగ్రహం వద్ద నివాళులర్పించారు.


గొలుగొండ : ఏఎల్‌పురంలో వైఎస్సార్‌సీపీ జిల్లా మహిళా అధ్యక్షురాలు లోచల సుజాత ఆధ్వర్యంలో..


బుచ్చెయ్యపేట : వడ్డాదిలో డా.వైఎస్సార్‌కి నివాళులు


బుచ్చెయ్యపేట: రాజాంలో వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమంలో నివాళులర్పిస్తున్న నాయకులు

గ్యాస్ సరఫరా చేయండి

రావికమతం : రహదారి సదుపాయం ఉన్న గిరిజన గ్రామాలకు గ్యాస్ సరఫరా చేయాలని రావికమతం తహసీల్దార్ కార్యాలయం వద్ద సీపీఎం ఆధ్వర్యంలో మంగళవారం నిరసన తెలిపారు. టి.అర్జాపురం,కొట్నాబిల్లి పంచాయితీ శివారు గ్రామాలు పి.కొట్నాబిల్లి, కె.కొట్నాబిల్లి, రామన్నదొరపాలెం, గదపపాలెం గ్రామాల్లో 180 మంది హెచ్‌పి గ్యాస్ వినియోగదారులు ఉన్నారు. గ్యాస్ అయిపోతే రానుపోను 30 కిలోమీటర్లు వెళ్లవలసి వస్తుందనిన్నారు. తక్షణమే తమ గ్రామాలకు గ్యాస్ సరఫరా చేయాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు కె.గోవిందరావు తదితరులు డిమాండ్ చేశారు.

మ్యాథ్స్ గెస్ట్ టీచర్ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

దేవరాపల్లి : బేతపూడి కేజీబీవీలో పీజీటీ మ్యాథ్స్ గెస్ట్ టీచర్ పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు స్థానిక ప్రిన్సిపాల్ సిహెచ్. భువన మాధురి పేర్కొన్నారు. గెస్ట్ టీచర్‌గా ప్రతి నెలా 60 గంటల పాటు పని చేయాల్సి ఉంటుందన్నారు. నెలకు రూ.12 వేలు జీతం ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఎమ్మెస్సీ బీఈడీ(మ్యాథ్స్) విద్యార్హత కలిగిన అభ్యర్థులు అర్హులని ఆమె స్పష్టం చేశారు. అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో సంప్రదించాలన్నారు.

ప్రమాద హెచ్చరిక సూచికలు ఏర్పాట్లు

రావికమతం : దొండపూడి చెక్‌పోస్టు నుంచి కొత్తకోట పాత చెక్‌పోస్టు వరకు రోడ్డు మార్జిన్ దిగడానికి కూడా వీలులేకుండా పిచ్చి మొక్కలు పెరగడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయమై కొత్తకోట ఎస్ఐ శ్రీనివాస్ స్పందించి సిబ్బందితో కలిసి మంగళవారం రోడ్డుకు ఇరువైపులా తుప్పలు తొలగించి ప్రమాద హెచ్చరిక సూచికలు ఏర్పాటు చేశారు.

సైన్స్ ప్రయోగాలపై వర్క్‌షాపు

కె. కోటపాడు: జిల్లా పరిషత్ హైస్కూలులో జిల్లా జనవిజ్ఞాన వేదిక కమిటీ ఆధ్వర్యంలో లోకాస్ట్ ..నో కాస్ట్ సైన్సు ప్రయోగాలు వర్క్ షాపు మంగళవారం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎస్.వి. పద్మావతి అధ్యక్షతన జరిగిన ఈ వర్క్‌షాపులో కె. కోటపాడు, దేవరాపల్లి మండలాలకు చెందిన సైన్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. జాతీయ అవార్డు గ్రహీత, సైన్సు అండ్ టెక్నాలజీ సబ్ కమిటీ రాష్ట్ర కన్వీనర్ రాయపాటి శివనాగేశ్వరరావు మాట్లాడుతూ గాలిపీడనం, గాలిమర పనిచేసే విధానం, న్యూటన్ మూడో నియమం వివరించారు.

అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు

మాకవరపాలెం: ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే ఫిర్యాదు చేయాలని ఏవో అప్పారావు రైతులకు సూచించారు. మండలంలోని జీకోడూరు, జీవెంకటాపురం గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. యూరియా, డీఏపీలను ఎమ్మార్పీ రేట్లకే అమ్మాలన్నారు. రైతు సేవా కేంద్రాలతోపాటు ప్రైవేటు డీలర్ల వద్ద ఎరువులు అందుబాటులో ఉన్నాయన్నారు.

రిజర్వాయర్ ఆక్రమణలపై సర్వే

మాకవరపాలెం: మండలంలోని పాపయ్యపాలెం గ్రామ సమీపంలో ఉన్న జాజిగెడ్డ రిజర్వాయర్ ఆక్రమణలకు గురైందని ఫిర్యాదులు అందాయి. ఈ నేపథ్యంలో మంగళవారం నుంచి రెవెన్యూ అధికారులు సర్వే ప్రారంభించారు. తహసీల్దార్ వెంకటరమణ మాట్లాడుతూ ఆక్రమణల తొలగింపునకు రిజర్వాయర్ గర్భం మొత్తం సర్వే పూర్తి చేసి సరిహద్దులు ఏర్పాటు చేస్తామన్నారు.

పీహెచ్‌సీ ఏర్పాటు చేయాలి

గొలుగొండ: చీడిగుమ్మల ప్రాంతంలో ఆస్పత్రి నిర్మించి ప్రజలకు మంచి వైద్య సేవలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని జెడ్పీటీసీ సుర్ల గిరిబాబు కోరారు. ఆయన మంగళవారం విలేకర్లతో మాట్లాడుతూ గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో చీడిగుమ్మల పీహెచ్‌సీ నిర్మాణానికి స్థలంతో పాటు రూ.2 కోట్ల నిధుల మంజూరుకు మాజీ ఎమ్మెల్యే గణేష్ కృషి చేశారని, టెండర్లు వేయగా అప్పట్లో కాంట్రాక్టర్లు ముందుకు రాలేదని తెలిపారు. ఆ ప్రయత్నాలను కొనసాగించి చీడిగుమ్మలలో శాశ్వత పీహెచ్‌సీ ఏర్పాటు చేయాలని కోరారు.

ఉచిత ఉపకరణాల పంపిణీకి నిర్ధారణ శిబిరం

దేవరాపల్లి: దివ్యాంగ విద్యార్థులకు ఉచిత ఉపకరణాల పంపిణీకి వైద్య నిర్ధారణకు మాడుగుల జెడ్పీ హైస్కూల్‌లో గురువారం ప్రత్యేక శిబిరాన్ని నిర్వహిస్తున్నట్టు ఎంఈవో-1 సిహెచ్.ఉమ తెలిపారు. సమగ్ర శిక్ష, అలిమికో సంస్థ సంయుక్తంగా ఈ శిబిరాన్ని నిర్వహిస్తున్నారని, పాఠశాలలో విద్యాభ్యాసం చేస్తున్న 18 ఏళ్ల లోపు దివ్యాంగ విద్యార్థులు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. బ్యాటరీ ట్రై సైకిల్, వీల్ చైర్, వినికిడియంత్రాలు, బ్రెయిలీ కిట్లు ఉచితంగా అందజేస్తారన్నారు.